

2..లో

**మాగుంట సమక్షంలో టీడీపీలో చేరిన ఎయంసీ మాజీ చైర్మన్ డీవీ**


RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844

ఏప్రియల్ : 02 మంగళవారం సంపుటి : 29 సంచిక : 68


# సంక్షేమ పాలన కొనసాగేందుకు
# వైఎస్సార్సీపీని మళ్లీ గెలిపించుకుందాం

కొనకనమిట్ల మండలం ఆత్మీయ సమావేశంలో
ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి,ఎమ్మెల్యే అభ్యర్థులు అన్నా, కుందూరు,జంకె
**గజమాలతో సత్కారం... తరలివచ్చిన కార్యకర్తలు**





అగ్ని న్యూస్,కొనకనమిట్ల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు పై ఓటువేసి వైఎస్సార్సీపీని మళ్లీ గెలిపించి జగనన్న సంక్షేమ పాలనను కొనసాగించుకుందామని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కాపురం వైసీపీ అభ్యర్థి అన్నా రాంబాబు అన్నారు. సోమవారం కొనకనమిట్లలోని పాత పోలీస్ స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన 2..లో

## పించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు
## రూ.13వేల కోట్లు దోచుకున్న జగన్ టీం



- నిధులు లేకనే పించన్లు ఆపారు
- ఆ నెపం తెదేపా మీదకు తోయడం దుర్మార్గం
- మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు కందుల రామిరెడ్డి

అగ్ని న్యూస్, మార్కాపురం: పించన్ల సొమ్ము తో పాటు ప్రభుత్వ నిధులను ఎన్నికల కోడ్ కు విరుద్ధంగా సొంత కాంట్రాక్టర్లకు ముఖ్యమంత్రి జగన్ రెడ్డి దోచిపెట్టాడని టీడీపీ మార్కాపురం క్లస్టర్ ఇంచార్జి కందుల రామిరెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. సోమవారం ఆయన మాజీ ఎమ్మెల్యే కార్యాలయం లో మీడియాతో మాట్లాడారు.మార్చి నెలలో 15 రోజుల్లోనే 13 వేల కోట్ల రూపాయలు దోచుకున్నారని ఆరోపించారు.సచివాలయ సిబ్బంది, గ్రామ కార్యదర్శులతో ఫించన్లు పంపిణీ 2..లో

## సొంత గూటికి చేరుకున్న స్వామి గుప్త

- ఫలించిన కృష్ణ మోహన్ రెడ్డి వ్యూహం



2..లో

మొదటి పేజీ తరువాయి

## సంక్షేమ పాలన కొనసాగేందుకు వైఎస్సార్సీపీని మళ్లీ గెలిపించుకుందాం

కొనకనమిట్ల మండల వైసీపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్క వైసీపీ కుటుంబ సభ్యుడు తమ పరిధిలోని ప్రతి కుటుంబం చేత ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వైఎస్సార్సీపీ అభ్యర్థులను గెలిపించి జగనన్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని కోరారు. ముందుగా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీ గజమాలతో ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థులు అన్నా రాంబాబు, కుందూరు నాగార్జున రెడ్డి, ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకట రెడ్డి లను ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంతనూతలపాడు శాసన సభ్యులు సుధాకర్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస రెడ్డి , వైసీపీ ముఖ్య నాయకులు వెన్నాహనుమారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొనకనమిట్ల వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పించన్ల సొమ్ముతో పాటు ప్రభుత్వ నిధులు
## రూ.13వేల కోట్లు దోచుకున్న జగన్ టీం

చేయించక పోవడానికి నిధులు కొరతే కారణం అని,ఎన్నికల కమీషన్,తెలుగుదేశం కాదు అని అన్నారు.ఏప్రిల్ 1వ తారీఖు నుంచే ఇంటి వద్దే ఫించన్లు పంపిణీ చేయాలని జగన్ రెడ్డి ఎందుకు ఆదేశాలు జారీ చేయలేదు? ఖజానాలో నిధులు లేకనే కదా? అని ప్రశ్నించారు. 1.35 లక్షల సచివాలయ సిబ్బంది ద్వారా యుద్ధప్రాతిపదికన ఫించన్లు ఇంటి వద్దే పంపిణీ చేయడం సాధ్యం కాదా అని అన్నారు.జగన్ రెడ్డి స్వార్ధ రాజకీయం వల్లే ఫించన్ దారులు, వాలంటీర్లు నష్టపోతున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇంటి వద్దకే నెలకు రూ. 4,000 పింఛన్ అందిస్తాం ది అని బరోసా ఇచ్చారు.ఫించన్లు సకాలంలో ఇళ్ల వద్దనే పంపిణీ చేయకపోతే సీఎస్ జవహర్ రెడ్డి, సెర్ప్ సీఈవో మురళీధర్ రెడ్డి సీఎం జగన్మోహన్ రెడ్డిపై ఎన్నికల కమీషన్ తగు చర్యలు తీసుకోవాలని కందుల రామిరెడ్డి డిమాండ్ చేశారు.ఒకటో తారీఖున పెన్షనర్లకు ఇవ్వాల్సిన డబ్బును జనవరి 23న బటన్ నొక్కిన ఆసరా డబ్బును, ఫిబ్రవరి 16న బటన్ నొక్కిన చేయూత డబ్బును, ఫిబ్రవరి 29న పామర్రులో బటన్ నొక్కిన విద్యా దీవెన డబ్బు లను తన అనుకూల కాంట్రాక్టర్లకు కట్టపెట్టాడని ఆయన ఆరోపించారు. విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ,పట్టణ అధ్యక్షుడు మౌలాలి, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## మాగుంట సమక్షంలో
## టీడీపీలో చేరిన ఎయంసీ మాజీ చైర్మన్ డీవీ


అగ్ని న్యూస్,మార్కాపురం: మార్కాపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ డీవీ కృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరారు.ఒంగోలు పార్లమెంట్ ఎన్డీఏ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణ రెడ్డి సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. ఈయన వెంట వైసిపి నాయకులు ఏరువా రామిరెడ్డి,తమ అనుచరులతో తెలుగుదేశంపార్టీలో చేరారు. వీరిని మాగుంట శ్రీనివాసులు రెడ్డి సాధారంగా స్వాగతించారు.ఈ సందర్భంగా డీవీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి చేస్తానని అన్నారు.

# సొంత గూటికి చేరుకున్న స్వామి గుప్త


మొదటి పేజీ తరువాయి ...

అగ్ని న్యూస్, బేస్తవారపేట: బేస్తవారిపేట వాసవి టెంపుల్ ధర్మకర్త, ప్రముఖ నాయకులు బొంత లక్ష్మణ స్వామి గుప్తా, వారి కుటుంబసభ్యులు సొంతగూటికి చేరుకున్నారు.ఇటీవల టీడీపీలో చేరిన స్వామి గుప్తా తిరిగి గిద్దలూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి సోదరుడు కృష్ణ మోహన్ రెడ్డి, బేస్తవారిపేట ఎంపీపీ ఓసురా రెడ్డి సమక్షంలో సోమవారం వైసీపీ లోకి తిరిగి వచ్చారు.వీరిని వైసీపీ కండువా కప్పి సాధారంగా ఆహ్వానించిన కృష్ణ మోహన్ రెడ్డి, భవిష్యత్తు లో మరింత మంది తిరిగి స్వంత గూటికి చేరుతారనే ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఓసూరారెడ్డి,శర్మ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ రాజ్యం కోసం మరోసారి జగనన్న సిఎం కావాల్సిందే
### 7వ వార్డు ప్రచారంలో అన్నా చైతన్య



అగ్ని న్యూస్,మార్కాపురం: ముఖ్యమంత్రి గా జగన్ మోహన్ రెడ్డి ని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, సంక్షేమ రాజ్యం కోసం మరోసారి జగనన్న సిఎం కావాల్సిందే అని మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే సిఎం గా జగన్ మరోసారి రావాలని ఆయన అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.జగన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్పష్టం చేశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరించి ఓట్లు అభ్యర్థించారు.ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బాలమురళీకృష్ణ ,వైస్ చైర్మన్ లు ఇస్మాయిల్ , అంజమ్మ శ్రీనివాస్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లు శ్రీనివాస్ రెడ్డి,కౌన్సిలర్లు కొత్త కృష్ణ,సిరాజ్, వైఎస్ఆర్ సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు,పాల్గొన్నారు.



## పేదల సంక్షేమం కోసమే జగన్ ప్రభుత్వం

**- ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి**

అగ్ని న్యూస్,పొదిలి: పేదల సంక్షేమం కోసం జగన్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం పొదిలి పట్టణంలోని వివేకానంద కాలేజీ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.వచ్చే ఎన్నికల్లో మరోసారి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎపిఐఐసి చైర్మన్, జిల్లా పార్టీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కెపి నాగార్జున రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# గడ్డివాములు దగ్ధం...!

## - మూడు లక్షల ఆస్తి నష్టం



అగ్ని న్యూస్ ,పెద్దారవీడు: మండలంలోని బీ.చేర్లోపల్లె గ్రామంలో ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలో కర్ర రామిరెడ్డి,కర్ర వెంకటేశ్వర్ రెడ్డి ల మూడు గడ్డివాములు పూర్తిగా దగ్ధమయ్యాయి.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కర్ర రామిరెడ్డి, కర్ర వెంకటేశ్వర్ రెడ్డి లకు వ్యవసాయంతో పాటు పశువులు కూడా ఉన్నాయి.పశువుల మేత కోసం వాళ్లు ఏర్పాటు చేసిన గడ్డివాము ప్రమాదవశాత్తు నిప్పు అంటుకోవడంతో పూర్తిగా అగ్నికి ఆహుతి అయిందని తెలిపారు.గ్రామస్తులు గమనించి కర్ర రామిరెడ్డి ,కర్ర వెంకటేశ్వర్ రెడ్డికి తెలియజేయగా వారు నీళ్లతో మంటలను ఆర్పడానికి ప్రయత్నించే క్రమంలో కర్ర వెంకటేశ్వర్ రెడ్డి కి గాయాలయ్యాయి. గడ్డివాము దగ్గర గుర్తుతెలియని వ్యక్తులు సిగరెట్ తాగి పడేయడంతో నిప్పు రవ్వలు ఎగిరిపడి మంటలు చెలరేగినట్లు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో మార్కాపురం అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పి వేయకపోతే పక్కన ఉన్న 20 గడ్డివాములు దగ్ధమై నష్టం తీవ్రత ఎక్కువగా ఉండేదని స్థానికులు తెలియజేసారు.సుమారు 3 లక్షల రూపాయలు పెట్టి కొన్న గడ్డి కాలిపోయిందని, ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# నేడు జయహొ బిసి కార్యక్రమం జయప్రదం చేయండి



మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు

అగ్నిన్యూస్, పెద్దారవీడు: నేటి ఉదయం 9 గంటలకు మండలం లోని దేవరాజు గట్టు తెలుగుదేశంపార్టీకార్యాలయం వద్ద పెద్దారవీడు మండల క్లస్టర్లలో జయహొ బిసి కార్యక్రమం నిర్వహించనున్నట్లు పెద్దారవీడు మండల టీడీపీ అధ్యక్షులు మెట్టు శ్రీనివాస్ రెడ్డీ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు హాజరవుతారని ఆయన తెలిపారు తెలుగుదేశం పార్టీ, బీజేపీ,జనసేన పార్టీ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

# రానున్న ఎన్నికల్లో జగనన్న ను గెలిపించుకుందాం



- ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జునను గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి కల్పన రెడ్డి ప్రచారం

అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జున రెడ్డి గెలుపే లక్ష్యంగా గిద్దలూరు పట్టణంలో ఆయన సతీమణి కల్పనారెడ్డి ప్రచారం ముమ్మరంగా కొనసాగిస్తున్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డుకు చెందిన నల్లబండ బజార్, పాములపల్లె రోడ్ లో ఇంటింటికి తిరిగి వైసీపీ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు.మే13వ తేదీన జరిగే ఎన్నికల్లో గిద్దలూరు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నాగార్జున రెడ్డి ని, ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని ఫ్యాను గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని కోరారు. మరోసారి జగన్మోహన్ రెడ్డి ని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, పట్టణ కౌన్సిలర్లు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సత్తా చాటిన బోడపాడు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

- నవోదయ కు ఎంపికైన విద్యార్థులు గంగిరెడ్డి అనూషారెడ్డి, గోగిరెడ్డి సింధు లు

అగ్ని న్యూస్, మార్కాపురం: మండలంలోని బోడపాడు గ్రామ ఎంపీపీ పాఠశాల లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు గంగిరెడ్డి అనూష రెడ్డి, గోగిరెడ్డి సింధు లు నవోదయ పాఠశాల కు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయులు పిక్కిలి శ్రీనివాసులు తెలిపారు. ఐదవ తరగతి విద్యార్థులకు నవోదయ ప్రవేశ పరీక్ష కోసం ప్రత్యేక దృష్టి సారించి ఉచితంగా మెలకువలు నేర్పించి విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపిక అయ్యేందుకు కృషిచేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాసుల కు ప్రధానోపాధ్యాయురాలు సురేఖ, ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు, గంగిరెడ్డి మల్లికార్జున రెడ్డి, సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయురాలు భూలక్ష్మి, ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల కృషితో మంచి విజయాలను సాధించవచ్చునని సూచించారు. ప్రతి విద్యార్థి మంచి నడవడిక, మంచి గుణాన్ని, మంచి లక్షణాలను అలవర్చుకోవాలని తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవడం సులభతరంఅవుతుందని అన్నారు.మార్కాపురం మండలంలో బోడపాడు గ్రామంలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు నవోదయ పాఠశాలకు ఎంపిక కావడం అభినందనీయం, ఆనందదాయకమని ఎంపికైన విద్యార్థులు పట్టుదల కృషితో క్రమశిక్షణతో తమ లక్ష్యాలను సాధించారని అన్నారు. నవోదయ పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను మిగిలిన విద్యార్థులంతా స్ఫూర్తిగా తీసుకొని విజయాలను సాధించాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూలక్ష్మి,సహాయకులు హనుమంతు,విద్యార్థుల తల్లిదండ్రులు గంగిరెడ్డి మల్లికార్జున రెడ్డి, సుబ్బలక్ష్మి, ముత్తారెడ్డి వెంకట రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## రాజంపల్లి కేంద్రీయ విద్యాలయంలో అడ్మిషన్లు



**- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి**

**- ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్**

అగ్ని న్యూస్, పెద్దారవీడు: కేంద్రీయ విద్యాలయ సంఘటన్ హైదరాబాద్ ప్రాంతీయ విభాగంకేంద్రీయ విద్యాలయం రాజంపల్లి లో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కర్తర్‌సింగ్ గుర్జర్ తెలిపారు. 1వ తరగతిలో ప్రవేశానికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ 1వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని, అలాగే ఆన్లైన్ ద్వారా 15 వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు ముగుస్తుందని ఇది ఆన్లైన్ విధానంలో మాత్రమే ఉంటుందని తెలిపారు. అడ్మిషన్ వివరాలువెబ్సైట్ లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కెవిఎస్ ఆన్లైన్ అడ్మిషన్.కెవిఎస్.జి ఓ వి ఐ ఎన్ , రాజంపల్లి.కెవిఎస్.ఏసి. ఐఎన్‌వెబ్ సైట్ లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 6,8,10 తరగతి సీబీఎస్ఈ విద్యార్థులు మాత్రమే ఈ తరగతిలో ఖాళీగా ఉన్న స్థానాలకుతాజా అడ్మిషన్ల కోసం రిజిస్ట్రేషన్ 01 వ తేదీ సోమవారం ఉదయం 08 నుండి 10 వ తేదీ బుధవారం సాయంత్రం 04 వరకు అప్లికేషన్లు స్వీకరించటం జరుగుతుంది ఇది ఆఫ్ లైన్ పద్దతిలో మాత్రమేఉంటుందని ఆయన తెలిపారు.పూర్తి చేసిన ఫారాన్ని విద్యాలయ పని దినలలో కేంద్రీయ విద్యాలయం రాజంపల్లిలో అందజేయాలని ప్రిన్సిపాల్ కర్తర్ సింగ్ గుర్జర్ తెలిపారు.


## ఎన్నికల పివోలు ఏపీవోలకు త్వరలో శిక్షణ తరగతులు



- కలెక్టర్ దినేష్ కుమార్

అగ్ని న్యూస్, ఒంగోలు: వచ్చే సార్వత్రిక ఎన్నికల విధులపై పి.ఓ.లకు, ఏ.పి.ఓ.లకు సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి .ఏ.ఎస్. దినేష్ కుమార్ తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సి.ఈ.ఓ) ముఖేష్ కుమార్ మీనా సోమవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పి.ఓ.లు, ఏ.పి.ఓ.ల విధులు, పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపైన అన్ని జిల్లాల యంత్రాంగం చేపట్టిన చర్యలపై సి.ఈ.ఓ. ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్.ఓ.లకు, ఏ.ఆర్.ఓ.లకు ఇప్పటికే జిల్లా స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించామన్నారు. వీరు క్షేత్ర స్థాయిలో పోస్టల్ బ్యాలెట్స్, హోమ్ ఓటింగ్ టీములకు శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టామన్నారు.అదే విధంగా పి.ఓ.లకు, ఏ.పి.ఓ.లకు విధుల నిర్వహణపై ఈ నెల 5, 7వ తేదీలలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు వివరించారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది అందరికీ తగిన అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, డి.ఆర్.ఓ.ఆర్.శ్రీలత, అడిషనల్ ఎస్పీ,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ ని వీడి వైసీపీ లోకి చేరిన ఎస్టీలు



అగ్ని న్యూస్, అర్ధవీడు: అర్ధవీడు మండలం పెద్ద కందుకూరు గ్రామ పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు సోమవారం వైఎస్సార్సీపీ లో చేరారు. పెద్ద కందుకూరు ఎస్టీ కాలనీ వాసులు టీడీపీ ని వీడి గిద్దలూరు వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి సోదరుడు కృష్ణ మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ భీమా నాయక్, ఆవుల నాయక్ , కాలనీ ప్రజలు భారీ ఎత్తున వైసీపీపార్టీలోకి చేరారు. వీరిని కృష్ణ మోహన్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కార్యక్రమంలో పలువురునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు




### ఎస్ఐ బి నరసింహారావు

అగ్ని న్యూస్, బేస్తవారపేట: మండలం లో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నరసింహారావు హెచ్చరించారు. బేస్తవారిపేట పట్టణంలో సోమవారం అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి (180 ఎంఎల్) 17 కోటర్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జనసేన పార్టీలో భగ్గుమన్న వర్గ విభేదాలు



అగ్ని న్యూస్,గిద్దలూరు:నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యకర్తలలో వర్గ విభేదాలు భగ్గుమన్నాయి.ఆదివారం ఓవర్గం కంభం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బెల్లంకొండ సాయిబాబు నే మాకు ఇన్ ఛార్జ్ గా కావాలని, బెల్లంకొండ సాయిబాబు ఇక్కడ ఇన్ ఛార్జ్ గా ఉండగా ఆమంచి స్వాములకు ఇక్కడఏమి పని అని ప్రశ్నిస్తున్నారు.సోమవారం మరో వర్గం కంభం లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి బెల్లంకొండ సాయిబాబు జనసేన పార్టీకి నియోజకవర్గంలో చేసింది ఏమీ లేదని ఆమంచి స్వాములను గిద్దలూరు నియోజకవర్గ జనసేన పార్టీఇన్ ఛార్జ్ గా పార్టీ అధిష్టానం ప్రకటించాలని డిమాండ్ చేశారు.జనసేన పార్టీలో వర్గ విభేదాలు భగ్గుమనడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy

# చెవిరెడ్డి తో ఆత్మీయ సమావేశానికి తరలివచ్చిన వైకాపా శ్రేణులు



- జగనన్న బొమ్మతో టిప్పర్ డ్రైవర్ గెలుపు తథ్యమన్న ఏపీఐఐసి ఛైర్మెన్ జంకే వెంకట రెడ్డి
- ఓటర్ల మనసు చూరగొని గెలుపొందాలి గాని శవాన్ని చూస్తారని అనడం నీచ రాజకీయం యస్ యన్ పాడు ఎమ్మెల్యే అభ్యర్థి టి జే సుధాకర్ బాబు
- కలియుగ వెంకటేశ్వర స్వామి మనకు పంపించిన సేవాతత్వి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి

అగ్ని న్యూస్, తర్లుపాడు:మండల కేంద్రమైన తర్లు పాడు గ్రామం లో వైసిపీ పార్టీ ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి గజమాలతో మార్కాపురం వైసిపీ ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందురు నాగార్జున రెడ్డి, ఏపీఐఐసి చైర్మన్ జంకే వెంకటరెడ్డి, ఎరగొండపాలెం పరిశీలకులు వెన్నా హనుమారెడ్డి లు గజ మాలతో శాలువాలతో సాదర స్వాగతం పలికారు.అనంతరం ప్రజారథం పై ర్యాలీగా ఆత్మీయసభా ప్రాంగణం వద్దకు చేరారు. పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కి పూలజల్లులతో కార్యకర్తలు స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ దివంగత నేత స్వర్గీయ రాజశేఖరరెడ్డి పరిపాలనను మరిపిస్తూ అంతకు మించి పేద ప్రజలకు బలహీన వర్గాల ప్రజలకు అట్టడుగు ప్రజలు ఆర్థికంగా ఎదిగేలా చేసిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కే దక్కిందని అన్నారు. సోమవారం ఎలక్షన్ కోడ్ కారణంగా వాలంటీర్ వ్యవస్థ పని చేయకపోవడం తో అవ్వ తాతలు, మహిళలు పెన్షన్ కోసం పది గాపులు పడే పరిస్థితి నెలకొన్నదని ఈ పాటికే మీకు జగనన్న పరిపాలన అర్థం అయి ఉంటుందనిఅన్నారు. అనంతరం మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి బడుగు బలహీనవర్గాలఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల గురించి ప్రతి ఇంటికి చేరిన సంక్షేమ పథకాల గురించి జనంలోకి తీసుకెళ్లాలనికోరారు. రాష్ట్రంలో అభ్యర్థిని చూసి కాదని జగనన్న ఫోటోలు చూసి మాత్రమే ప్రజలు ఓట్లు వేసి అభ్యర్థి ని గెలిపిస్తారని అన్నారు.



ఎపిఐఐసి చైర్మన్ జంకే వెంకట రెడ్డి మాట్లాడుతూ ఆదివారం మార్కాపురంలో జరిగిన టీడీపీ ప్రజా గళంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వాక్యలను తిప్పికొట్టారు.చంద్రబాబునాయుడు వెలుగొండ ప్రాజెక్ట్ ని పూర్తి చేసి పశ్చిమ ప్రకాశం ప్రజలకు దాహార్తిని తీరుస్తామని అనటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన శిలాఫలకం సమాధి గానే నిలిచిపోయిందని దానికి ప్రత్యక్ష సాక్షిని నేనే అని అన్నారు. 2004 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా చేపట్టిన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వెలుగొండ ప్రాజెక్టుని వేగవంతం చేసి పనులకు శంకుస్థాపన చేసి 3500 కోట్లు నిధులను విడుదల చేశారని అన్నారు. అలాంటి నువ్వా వెలుగొండ ప్రాజెక్టు నీ పూర్తి చేసి నీరు అందించేది మా ప్రాంతంలో నీకు కరువు ముఖ్యమంత్రి అని పేరు అన్నారు.





## ఓడినా సేవ చేసే సేవకుడిగా మిగలాలి కానీ చస్తా అంటూ నీచరాజకీయం ఏమిటీ

ప్రజలకు సేవ చేసి ఓటర్ల మనసును చూరగొని గెలుపొందాలి లేదా ఓడిన ప్రజలకు సేవ చేసే సేవకునిగా మిగలాలి కానీ ఇలా చస్తానంటూ నీచ రాజకీయం చేయడం ఏందయ్యా అని అన్నారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి సేవకుడిగా ఉంటూ మనకు వెంకటేశ్వర స్వామి పంపించిన ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని అన్నారు. 2019 ఎలక్షన్లో మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి 18 వేల ఓట్ల మెజారిటీ తో గెలుపొందాడని 2024 ఎలక్షన్స్ లో మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి నాగార్జున రెడ్డి కి వచ్చిన మెజార్టీని తిరగతిప్పి 81 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు.


## చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సమక్షంలో టిడిపి ని వీడి వైసిపీ లో చేరిక



తర్లుపాడు మండలం లో 20కుటుంబాలు గానుగపెంట గ్రామం నుండి సర్పంచ్ సంగం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్ ఆధ్వర్యంలో గూడూరి వెంకటేశ్వర్లు,గూడూరి చలపతి, కుర్మాయిని చెన్నకేశవ రావు, కేశవరావు,చిన్నవేంకటేశ్వర్లు, శ్రీనివాస్ యాదవ్ టిడిపి ని వీడి వైసిపీ గూటికి చేరారు. చెన్నారెడ్డి పల్లి నుండి కొందరు గండ్లోపల్లి నుండి మాజీ ఎంపీటీసీ సాధం వీరయ్య,రోలుగుంపాడు నుండి గురుమూర్తి, మీర్జపేట నుండి కొందరు వైసిపీ పార్టీలోకి చేరారు. వీరిని పార్టీ కండువా కప్పి ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆహ్వానించారు. తర్లుపాడు సర్పంచ్ పల్లె పోగు వరాలు జడ్పిటిసి వెన్న ఇందిరా, ఎంపీపీ సూరెడ్డి భూలక్ష్మి, మాజీ ఎంపీపీ గాయం శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ అంకమ్మ, ఎంపీటీసీ దేవి రెడ్డి పార్వతి, రమేష్ రెడ్డి, సర్పంచ్ తాటికొండ ఆంజనేయులు,సొసైటీ అధ్యక్షులు ఎక్కంటి రామిరెడ్డి,జిల్లా జేఏసీ కన్వీనర్ భవనం రామచంద్రారెడ్డి, సర్పంచి తాడి రమణారెడ్డి ,వైసిపి మహిళా విభాగం సభ్యులు కంది ప్రమీల రెడ్డి,సర్పంచుల సంఘం అధ్యక్షులు దూదేకుల పెద్ద మస్తాన్, జేఏసీ కన్వీనర్ కలువ రామాంజనేయరెడ్డి, మండల సీనియర్ నాయకులు సూరెడ్డి రామసుబ్బారెడ్డి, దేవి రెడ్డి భాస్కర్ రెడ్డి, వెన్న పెద్ద సత్యనారాయణ రెడ్డి పల్లె పోగు ఎబినేజర్, జాన్ రత్నం, తాతిరెడ్డి మల్లారెడ్డి, కుందూరు శ్రీకాంత్ రెడ్డి,తాటికొండ దాసయ్య,రేగుల అంకయ్య, గుమ్మ ప్రసాద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# టీడీపీ నాయకులపై కేసు నమోదు




అగ్ని న్యూస్,మార్కాపురం: మండలంలోని వేములకోటలో గతనెల 23న టీడీపీ నాయకులు నిర్వహించిన సభలో ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు కోర్టు ఆదేశాలతో 12 మంది టీడీపీ నేతలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకటేశ్వరనాయక్ సోమవారం తెలిపారు. అనుమతి లేకుండా వేములకోటలో టీడీపీ నేతలు సమావేశం ఏర్పాటు చేసి,భోజనాలు పెట్టడం వల్ల ఎన్నికల కోడ్ ఉల్లంఘించినట్లు గుర్తించిన ఫ్లయింగ్ స్క్వాడ్ ఫిర్యాదు మేరకు కోర్టుపరిశీలనకు పంపారు దీంతో కోర్టు ఉత్తర్వులు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# స్థానికుడిని.. నన్ను ఆదరించి గెలిపించండి

**- ముత్తుముల**



అగ్ని న్యూస్,రాచర్ల: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో స్థానికుడినైన తనను ఆదరించి గెలిపించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి కోరారు.మండలం లో సుడిగాలి పర్యటన సందర్భంగా సామిదేవి పల్లి పంచాయతీ, సంగపెట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టి డి పి ప్రభుత్వ హయాం లో ప్రతి కుటుంబం నకు ఎంతో అభివృద్ధి చేశానని , స్థానికుడను కాబట్టే అవసరాలు తెలుసుకొని అందరికీ అభివృద్ది చేయ చేయగలిగాను అని ,స్థానికేతరులకు సమస్యలు పట్టించుకోరని,కాబట్టి మీరు నన్ను మీ వాడిగా ఆదరించి ,సైకిల్ గుర్తు కు ఓటు వేసి వేయించి ఎమ్మెల్యే గా నన్ను గెలిపించి అసెంబ్లీ కి పంపించాలని,టి డి పి పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో టి డి పీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు పాల్గొన్నారు .



RK అగ్ని న్యూస్ The Power Of Truth


# ప్రజాక్షేత్రంలోకి "నేనొస్తున్న"..!

## - ప్రచార రథాన్ని ప్రారంభించిన ... తాటిపర్తి

అగ్ని న్యూస్, ఎర్రగొండపాలెం: వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ను ఆశీర్వదించండి.., ఎర్రగొండపాలెం అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా అని తాటిపర్తి హామీ ఇస్తున్నారు.నోటు కావాలా.. అభివృద్ధి కావాలా..మార్పు కోసం.... నేను సిద్ధం. మారడానికి మీరు సిద్ధమా..నేనూ మీవాడినే... స్వార్థపూరిత రాజకీయాలకు చెక్ పెట్టేందుకు ప్రజలకు నేనున్నానంటూ నిస్వార్థమైన సేవలు అందించేందుకు ఇక నేను వస్తున్నానంటూ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి ఎర్రగొండపాలెం లో తన ఎన్నికల ప్రచార రథాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్యం సిద్ధించాలంటే దేవుని, ప్రజల అనుగ్రహం, కావాలని అందుకే తొలిసారిగా తన ప్రచార రథాన్ని మీ అందరి ఆశీస్సులతో ప్రారంభించి ప్రజాక్షేత్రంలోకి ప్రచారానికి పంపుతున్నారని ప్రజలు తనపై నమ్మకం ఉంచి తన ప్రచార రథానికి అడుగడుగునా నీరాజనాలు పలకాలని ఆకాంక్షించారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకోకుండా హామీలను పక్కనపెట్టిన స్వార్థపూరిత నేతలను మనం చూసే ఉంటామని తాను సామాన్య కుటుంబంలో పుట్టి ప్రజాసేవకే తొలిసారిగా ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నానని మీ అమూల్యమైన ఓటు వేసి తనను గెలిపిస్తే అన్ని రకాలుగా ఎర్రగొండపాలెం ని అబివృది చేసి చూపిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు








# మళ్లీ వచ్చేది వైకాపా సర్కారే



## జగనన్నతోనే సంక్షేమ రాజ్యం

### ఒంగోలు ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి

అగ్ని న్యూస్,మార్కాపురం: రాష్ట్రంలో మరోసారి జగనన్న ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని జగనన్న ప్రభుత్వంలోనే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయని ఒంగోలు వైకాపా ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఉద్ఘాటించారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని ఎస్ వి కె పి కళాశాల మైదానంలో నిర్వహించిన మార్కాపురం పట్టణ, మండల నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నిలిచి సంక్షేమ పథకాలను నేరుగా ఇంటికి చేర్చిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థను దేశంలోని అనేక రాష్ట్రాలు స్వాగతించాయని గుర్తు చేశారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి జగనన్న సీఎం చేసుకునేందుకు ప్రతి ఒక్కరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రకాశం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంకె వెంకటరెడ్డి మాట్లాడుతూ టిడిపి నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి ఓటమి ఖాయమని తెలిసి తాను ఓడిపోతే శవం గా కనిపిస్తానంటూ ప్రజలను బెదిరిస్తున్నారని మండిపడ్డారు.





హిమ్ వంటి మోసాలకు పాల్పడి ఎంతమందిని నాశనం చేశావో గుర్తుందా అంటూ ప్రశ్నించారు. మార్కాపురం రాజకీయాల్లో ధర్మానికి పెద్ద పీట వేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కే పి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా వైసిపికి అండగా ఉండాలని కోరారు. మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా రాంబాబు మాట్లాడుతూ మార్కాపురం ప్రజలు తన పట్ల చూపిస్తున్న ఆదరాభిమానాలకు సర్వదా రుణపడి ఉంటారని వచ్చే ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులు గెలిపిస్తే జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తామంటూ హామీ ఇచ్చారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని, దౌర్జన్యాలకు, దాదాగిరికి ఏ మాత్రం జంకనని భరోసా ఇచ్చారు.

## ఆకట్టుకున్న బైక్ ర్యాలీ

సోమవారం సాయంత్రం మార్కాపురం పట్టణంలో వైసీపీ శ్రేణులు నిర్వహించిన బైక్ ర్యాలీ ఆకట్టుకుంది. వందలాదిగా బైకులు, కారులతో వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కాపురం ఎమ్మెల్యేగా అన్నా రాంబాబును గెలిపించాలని ఈ సందర్భంగా కార్యకర్తలు నినదించారు.



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# టిడిపి అధినేత చంద్రబాబు మార్కాపురం పర్యటన దృశ్యాలు



ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)